https://vijayamdaily.com

# విజయం


అక్షర సమరానికి నాంది..

పేజీలు : 7

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం / అక్టోబర్ 8 / 2022

https://vijayamdaily.com







నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వేళ ఇసుక లోడ్ చేస్తున్న దృశ్యం

- అర్ధరాత్రి యంత్రాలతో తవ్వకాలు...
- చేసేదంతా జీరో దందానే...
- ఒకే డిడితో రెండు ట్రిప్పులు...
- రాష్ట్ర ఖజానా తోడేళ్ల పాలు...
- అధికలోళ్ళతో రోడ్లెక్కుతున్న లారీలు...
- టిఎస్ఎండిసి మైనింగ్ అధికారుల అవినీతి లీలలు...



## గోదావరిని తోడేస్తున్న..
# ఇసుక తోడేళ్లు..

"మేమింతే.. మారమంతే" అన్న చందంగా ఇసుక క్వారీల గుత్తేదారులు రెచ్చిపోతున్నారు అవినీతి అధికారులు కాంట్రాక్టర్లతో చేతులు కలపడంతో వందల కొద్ది కోట్ల రూపాయల ప్రభుత్వ ఖజానా వారి ఖాతాల్లో వేసుకుంటున్నారు. విజిలెన్స్ నిఘా విభాగాలు ఏవి వీరి అక్రమ దందాను అరికట్టలేకపోతున్నాయి దీంతో సహజ సంపద అంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని పినపాక మండలం జానంపేట సజ్జత్ పల్లిలో గల గోదావరి నది ఇసుక మాఫియాకు అడ్డాగా మారింది.

**మణుగూరు,అక్టోబర్07, (విజయం న్యూస్):** ఇసుక మేటలు తొలగించాలని అనుమతులు పొందిన బినామీ కాంట్రాక్టర్లు హద్దులు మీరుతున్నారు ఎవరి ఇష్టానుసారంగా వారు గోదావరి నదిని తోడేస్తూ భారీ యంత్రాలతో అర్ధరాత్రి తవ్వకాలు జరుపుతున్నారు. మైనింగ్, ఖనిజ, అభివృద్ధి శాఖ నిబంధనలను తుంగలోకి తొక్కుతూ.. సరిహద్దులు దాటి ఇసుకను తోడేస్తున్నారు. రాత్రి వేళల్లో చీకటి వ్యాపారాలకు తెరలేపుతూ సహజ సంపదను దోపిడీ దొంగల దోచుకుపోతున్నారు,

- మిగతా 2లో



### చింతలతండాలో వైఎస్ఆర్ విగ్రహం
# కూల్చివేత

- ఆగ్రహం వ్యక్తం చేసిన తండా వాసులు
- ఖండించిన కాంగ్రెస్, వైఎస్ఆర్ టీపీ నాయకులు
- విగ్రహాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసిన నేతలు
- కూసుమంచి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**కూసుమంచి, అక్టోబర్ 7(విజయంన్యూస్):** స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు.. దీంతో గిరిజన తండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఖండించారు. విగ్రహాన్ని నిలబెట్టి పాలాభిషేకం చేసి నినాదాలు

- మిగతా 3లో



# మళ్ళీ మీరే రావాలి సార్

- తుమ్మలకు హమాలీల అభ్యర్థన

**కూసుమంచి,అక్టోబర్ 7(విజయం న్యూస్):** మళ్లీ మీరే రావాలి సార్.. మీరు బాగా పనులు చేశారు.. మీ వల్ల నియోజకవర్గం మస్తు డెవలప్ అయ్యింది అంటూ హామిలీలు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అభ్యర్థించారు. ఓ ప్రైవేట్ కార్యక్రమానికి నేలకొండపల్లి మండలంకు వచ్చిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎఫ్ సీఐ గోదామ్ లో పనిచేసే బుద్ధారం గ్రామానికి చెందిన హామాలీలను కలిసి మాట్లాడారు. వారి సమస్యలను మాజీ మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు డబుల్ బెడ్లు లేవు, దళిత బంధు రాలేదు, ఏ పథకం రాలేదు సార్.. మీరు ఉన్నప్పుడు మస్తుగా రోడ్లు వేసింర్రూ, మస్తు బాగుపడ్డయి.. ఇప్పుడు గుంతలున్నయి. మీరు రావాలి సార్ అంటూ వారు తుమ్మల నాగేశ్వరరావుతో అన్నారు. అంతే కాకుండా వారు ఆసక్తికరమైన ఓ మాట అనడంతో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశ్చర్యపోయారు. టిఆరెస్ కు మీరు ఎంతో చేసింర్రూ,

- మిగతా 3లో

# నవ భారత్ నిర్మాణం కేసీఆర్‌కే సాధ్యం

- యావత్ దేశం చూపు కేసీఆర్ వైపే
- మునుగోడులో టీఆర్ఎస్‌కు బంపర్ మెజార్టీ
- ప్రభాకర్ రెడ్డికి నామ అభినందనలు
- బీఆర్ఎస్ జాతీయ పార్టీగా మునుగోడు బోణి
- టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 7(విజయంన్యూస్):** మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి బంపర్ మెజార్టీతో విజయదుందుబి మోగించడం తథ్యమని పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మునుగోడులో పార్టీ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేరును సీఎం కేసీఆర్ ఖరారు చేయడం పట్ల నామ హర్షం వ్యక్తం చేసి, ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేకించి, అభినందనలు తెలిపారు. ప్రభాకర్ రెడ్డి ఉద్యమ కారుడిగా పార్టీ ఆవిర్భావం నుంచి సీఎం కేసీఆర్ తో కలసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై 2003 నుంచి పార్టీ కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొంటూ వస్తున్నారని అన్నారు. ఆయన్నే ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ కార్యకర్తలు, నాయకులు, నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నందున సీఎం కేసీఆర్ ప్రభాకర్ రెడ్డి పేరును ఖరారు చేశారని అన్నారు.

ఆయన్ని పార్టీ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబురాలు చేసుకుంటున్నాయని అన్నారు. మునుగోడును సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలోనే మునుగోడు అభివృద్ధి జరిగిందని తెలిపారు. టీఆర్ఎస్ జాతీయ పార్టీగా మునుగోడుతో విజయ ప్రస్తానాన్ని మరింతగా కొనసాగిస్తుందన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ తన సత్తా చాటుతుందని నామ వెల్లడించారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమమే పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని నామ స్పష్టం చేశారు. నవ భారత్ నిర్మాణంలో బీఆర్ఎస్ పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. నవ భారత్ నిర్మాణానికి కేసీఆర్ లాంటి నాయకుడు కావాలని యావత్ దేశం మొత్తం ఎదురు చూస్తుందన్నారు. బీజేపీ విముక్తితోనే దేశం బలంగా, సమైక్యంగా ఉంటుందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశానికి బలమైన నేత కేసీఆర్ మాత్రమేనని అన్నారు. కేంద్రం దూకుడుకు కేసీఆర్ మాత్రమే కళ్లెం వేయగలుగుతారని నామ అన్నారు. మునుగోడు గెలుపుతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఫ్లోరైడ్ మహమ్మారిని పారదోలి, స్వచ్ఛమైన తాగు నీటిని మునుగోడు ప్రాంతానికి అందించిన ఘనుడు కేసీఆర్ అన్నారు. ఇంటింటికి కృష్ణా జలాలు వచ్చిన తర్వాత ఫ్లోరైడ్ బాధ సమసి పోయిందన్నారు. ఫ్లోరోసిస్ వ్యాధి వల్ల పని చేయలేని బాధితులకు ఫించన్ ఇస్తూ కొండంత భరోసా ఇస్తున్న కేసీఆర్ కు మనమంతా అండంగా ఉండాలని నామ ఉద్ఘాటించారు. మునుగోడు ఎన్నికల్లో ప్రభాకర్ రెడ్డిని ఆశీర్వదించి, అభివృద్ధికి ప్రజాస్వామ్యానికి పట్టం గట్టాలని నామ మునుగోడు ఓటర్లను కోరారు.





# గోదావరిని తోడేస్తున్న ఇసుక తోడేళ్లు..

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత అధికారులను మచ్చిక చేసుకుని వీరి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగిస్తున్నారు పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గం లోని సొసైటీ సభ్యులను మభ్యపెడుతూ కోట్ల సంపాద కొల్లగొడుతున్నారు.

**అర్ధరాత్రి అక్రమ దందా...**

టిఎస్ఎండిసి మైనింగ్ శాఖ ఆదేశాల మేరకు సొసైటీ క్వార్యులకు ఉపాధి కల్పించేందుకు సొసైటీ సభ్యులకు పూర్తి అనుమతులు ఉన్నాయి కానీ బినామీ కాంట్రాక్టర్లు సొసైటీ సభ్యులను వారి కదంబ హస్తాలలో బిగించి ఉపాధిని కొల్లగొడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక క్వారీలా సరిహద్దులను నిర్ణయించిన అధికారులు గిరిజనులకు ఉపాధి కల్పించే విధంగా పర్యవేక్షించాల్సి ఉంటుంది కానీ జానంపేట, సజ్జత్ పల్లి గ్రామాలలో అనుమతులు పొందిన కాంట్రాక్టర్లు అర్ధరాత్రి భారీ యంత్ర పరికరాలతో గోదావరి నదిని తోడేస్తూ గిరిజనుల ఉపాధిని కొల్లగొడుతున్నారు.

ఈ వ్యవహారం అంతా అర్ధరాత్రిలో జరుగుతుందని తెలిసినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోరు అంతేకాక రాత్రుల్లో కొన్ని వాహనాలు చెక్పోస్టులు వద్దా డీడీలు లేకపోయినా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇసుక క్వారీల్లో మెగా నేత్రాలు లేకపోవడంతో బరువును నిర్ధారించే కాటాలు ఉండకపోవడంతో ప్రభుత్వం నిర్దేశించిన బరువు కంటే అధిక సామర్థ్యంతో లారీలు రోడ్లెక్కుతున్నాయి. ఇదంతా జరుగుతున్న అధికారుల నిర్లక్ష్యంతోనే వీరి దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.

**ఒకే డిడిపై రెండు ట్రిప్పులు...**

ఇసుక క్వారీలలో నిత్యం జీరో దందా విచ్చలవిడిగా సాగుతుంది ఒకే డి డి తో రెండు లేక మూడు ట్రిప్పులు వేస్తూ ప్రభుత్వ ఖజానా ఎండగడుతున్నారు. ఈ వ్యాపారం లాభసాటిగా ఉండడంతో కాంట్రాక్టర్లు ఈ దందాకు రెడ్ కార్పెట్ పరుస్తూ రోజు పదులకొద్ది వాహనాలు జీరో దందాకు పాల్పడుతున్నాయి. ఉదాహరణకు పినపాక నుండి ఖమ్మం వెళ్లవలసిన ఇసుక లారీ ఖమ్మం వెళ్లకుండా సరిహద్దుల్లో ఉన్న రహస్య ప్రదేశాల్లో ముందుగానే ఒప్పందం చేసుకున్న దళారులకు గాని ఇసుక అన్లోడ్ చేస్తూ అదే డీడీతో మళ్లీ సంబంధిత క్వారీకి వెళ్లి రెండో ట్రిప్ లోడ్ చేసుకొని ఖమ్మం చేరుకుంటున్నాయి క్యూ లైన్ లో ఎన్ని వాహనాలు ఉన్నా ఇసుక కాంట్రాక్టర్లు మాత్రం జీరో లారీలకు అనుమతులు ఇస్తూ ముందు వరుసలో పెడుతున్నారు. ఇలా నిత్యం అదే పనిగా జీరో దందా కొనసాగుతుంది అప్పుడప్పుడు అధికారుల దాడులలో పట్టుబడిన కొద్దోకొప్పో జరిమానాలు కడుతూ తప్పించుకుంటున్నారు. ఇలా నిత్యం వేల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమార్కుల పాలవుతున్నా వీటిని నియంత్రించాల్సిన అధికారులు లంచావతారంతో మారి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది.


Vijayam TV

## జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.



విజయం టివి తెలుగు న్యూస్ చానల్

# ట్రాఫిక్ రూల్స్ పాటించండి... ప్రమాదాలను అరికట్టండి..

- సింగరేణి ఉపరితల గనుల యేతర వాహన కదలికలపై డ్రైవర్ల కు రక్షణ అవగాహన పక్షోత్సవాలు.
- ట్రాఫిక్ రూల్స్ పాటించు ప్రమాదాలు నివారించు..
- అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీకే ఓసి ప్రాజెక్ట్ మేనేజర్ మాలోత్ రాముడు.

**మణుగూరు రూరల్ అక్టోబర్ 7(విజయం న్యూస్):** అక్టోబర్ 1 నుండి 15వ తేదీ వరకు సింగరేణి ఉపరితల గనులలో నిర్వహిస్తున్న భారీ యంత్రాల యేతర వాహన కదలికలపై (గూడ్స్ వెహికల్స్ అండ్ పాసింజర్ వెహికల్స్) డ్రైవర్ల రక్షణ అవగాహన పక్షోత్సవాల సందర్భంగా పీకే ఓసి రక్షణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఓ సీ2లో నిర్వహించిన డ్రైవర్ల రక్షణ అవగాహన పక్షోత్సవాల కార్యక్రమానికి పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి మాలోత్ రాముడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ఓపెన్ కాస్ట్ గనులలో నిత్యం భారీ యంత్రాలు రద్దీగా నడుస్తూ ఉంటాయని కన్వీనేన్స్ వాహన మరియు ఇతర వాహనాలైన డీజిల్ బోజర్లు, మినీ క్రేన్లు, ట్రాక్టర్ డోజర్లు, నిర్వహణ వాహనాలు ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు నడపాలని ప్రమాదాలు నివారించాలని కోరారు అదేవిధంగా సమయపాలన పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ సర్టిఫికెట్,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అన్ని ఫోర్స్ లో ఉండేలా చూసుకోవాలనీ. వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలని , దురలవాట్లకు దూరంగా ఉండాలని, సెల్ ఫోన్ ఉపయోగించరాదని, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని,గని రహదారులపై, పాటించవలసిన ట్రాఫిక్ రూల్స్ పై సరైన అవగాహన కలిగి ఉండాలని .మెడికల్ ఎంవిటిసి శిక్షణ పొంది ఉండాలని తనతో




పాటు తన వాహనంలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల భద్రత కూడా తనకు ఎంతో ముఖ్యమని అన్నారు. రక్షణ విభాగం ఏర్పాటుచేసిన వాహన డ్రైవర్లు పాటించవలసిన విధులు ఎస్ఓపి కరపత్రాన్ని డ్రైవర్ అశోక్ తో చదివించారు. అనంతరం సామూహిక రక్షణ ప్రతిజ్ఞ చేపించారు.

ఈ కార్యక్రమంలో పీకే ఓసి రక్షణ అధికారి ఎం లింగబాబు, వరుణ్, సేఫ్టీ హెడ్ ఓవర్ మెన్ డి కార్తీక్, ఎస్ ఓ పి సమన్వయకర్త నా సర్ పాషా, బి బిక్షపతి, కే ఉపేందర్ పెద్ద ఎత్తున డ్రైవర్లు పాల్గొన్నారు.

# చింతలతండాలో వైఎస్ఆర్ విగ్రహం కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)
చేశారు. కూల్చివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కూసుమంచి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన శుక్రవారం చింతలతండాలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి మండలంలోని కేశ్వాపురం గ్రామ పంచాయితీ శివారు చింతలతండా గ్రామంలో చేగొమ్మ రోడ్డు సమీపంలో షర్మిళ పాదయాత్రలోని 600 కిలోమీటర్లు పూర్తి చేసిన సందర్భంగా వైఎస్



ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఆ విగ్రహాన్ని గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి కూల్చివేశారు. తెల్లవారుజామున వ్యవసాయ పనుల నిమిత్తం చింతలతండాకు చెందిన గిరిజనులు బయటకు వెళ్లుండగా విగ్రహం కిందపడి ఉండటంతో దగ్గరకు పోయి చూసి కూల్చివేశారని గమనించి తండా వాసులు కాంగ్రెస్, వైఎస్ఆర్ టీపీ నాయకులకు సమాచారం అందించారు. దీంతో అక్కడకు చేరుకున్న వైఎస్ఆర్ టీపీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్, మండల పార్టీ అధ్యక్షుడు వైవిడి రెడ్డి, పూడుగు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, తుపాకుల వెంకన్న, మీరాసాహెబ్, తండాలోని ఉపసర్పంచ్, వైఎస్ఆర్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది మహిళలు కంటతడి పెట్టడం గమనర్హం. మా దేవుడ్ని కూల్చివేశారని, వాళ్లను ఊరికే వదలోద్దని మండిపడ్డారు. దీంతో సమాచారం అందుకున్న కూసుమంచి ఎస్ఐ నంధీప్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తులతో మాట్లాడారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. అయితే అక్కడికి వచ్చిన ఎస్ఐ నంధీప్ ను గిరిజనులు బ్రతిమిలాడారు. దేవుడు లాంటి వైఎస్ఆర్ విగ్రహాన్ని కూల్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలోద్దని, కేసు నమోదు చేసి



కఠినంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూమిలో వెంచర్ వేసిన ఆ భూమి యజమాని పనేని, ఆయన ఈ విగ్రహాన్ని కూలగొట్టాడని, ఆయన ఈ భూమిలోకి ఎలా వస్తాడో చూద్దామని హెచ్చరించారు. దీంతో స్పందించిన ఎస్ఐ నందీఫ్ మాట్లాడుతూ ఎవరు ఈ విగ్రహాన్ని కూల్చారో వారి పై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, అప్పటి వరకు ఎవరు తొందరపడోద్దని అన్నారు. అనంతరం లక్కినేని సుదీర్ కుమార్, వైవిడి రెడ్డి కూసుమంచి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు విచారణ చేపట్టారు. అయితే విగ్రహాన్ని కూల్చివేసిన స్థలంలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేసి వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలదండలేసి నివాళ్లు అర్పించారు.



## అధిక వర్షాలతో

# రైతుల్లో ఆందోళన

### - దిగుబడులపై ప్రభావం



**ఏన్కూరు, అక్టోబర్ 7(విజయం న్యూస్):** అధిక వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి, మిర్చి పంటల దిగుబడులపై ప్రభావం చూపనున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పత్తికాయలు నల్లబడి, పగిలిపోయి పత్తి రాలిపోతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి సుమారు రూ.40 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. అధిక వర్షాలతో క్రమేణా పంట దెబ్బతిని ఎకరానికి ఐదు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చే అవకాశం ఉంటుందని రైతులు వాపోతున్నారు. ఇక మిర్చి పరిస్థితి కూడా అలానే ఉంది. గురువారం సాయంత్రం గాలితో వచ్చిన వర్షం మూలంగా మిర్చి చెట్లు నేలకొరిగాయి. పూత కూడా రాలిపోయింది. వర్షాలు ఇలానే కొనసాగితే పంట చేతికి వచ్చే పరిస్థితి ఉండదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మళ్ళీ మీరే రావాలి సార్

(మొదటి పేజీ తరువాయి)
వాళ్లు టిక్కెట్ ఇయ్యకపోతే కాంగ్రెస్ లోకి రాండి సార్ మేం గెలిపించుకుంటాం అంటూ తుమ్మల నాగేశ్వరరావును అభ్యర్థించారు. దీంతో అవాక్కైన తుమ్మల నాగేశ్వరరావు నవ్వుకుంటూ అందరికి నమస్కారం చేస్తూ వెళ్లిపోయారు. ఇది చిన్నపాటి సంబాషణ అయినప్పటికి లక్షలాధి మంది తుమ్మల అభిమానులను అశ్చర్యపరిచే విధంగా హోమాలీలు అభ్యర్థించారు. ఆయన మరీ హోమాలీల అభ్యర్థన అలకించేనా..? చూద్దాం. భవిష్యత్ లో ఏం జరగబోతుందో..?






## ఈ నెల 10న ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్

# ముట్టడిని జయప్రదం చెయ్యండి

- **సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్**



**కూసుమంచి, అక్టోబర్ 7(విజయం న్యూస్):** అధికారానికి వంత కొడుతూ, నిపక్షపాతంగా ఉండాల్సిన పోలీసులు ఏకపక్షంగా ఉండటాన్ని నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) ఆధ్వర్యంలో ఈ నెల 10 న ఖమ్మం రూరల్ మండలం పోలీస్ స్టేషన్ ని ముట్టడించనున్నట్లు ఈ ముట్టడి కార్యక్రమనికి సిపిఐ తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబాశివరావు పాల్గొంటున్నారు అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్ వెల్లడించారు కూసుమంచి మండల కేంద్రంలో మండల కార్యదర్శీ భూక్య నర్సింహా అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండల సిఐ పని విధానం ఏకపక్షంగా ఉందన్నారు. ఎవరైనా ఎవరిమీదైనా ఫిర్యాదు చేయడానికి వచ్చినప్పుడు ఫిర్యాదును స్వీకరించాల్సిన బాధ్యత స్టేషన్ హౌస్ ఆఫీసర్( యస్ హెచ్ ఓ ) మీద ఉందన్నారు. ఫిర్యాదు స్వీకరించిన తర్వాత ఆ ఫిర్యాదులోని సత్య అసత్యాలను విచారించి ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్ ఐ ఆర్) ను ఇచ్చేందుకే పోలీసులు ఉన్నారని ఆయన తెలియజేశారు. భారతదేశ పోలీసింగ్ విధానం ప్రకారం దేశ ప్రధానమంత్రి ఇచ్చిన ఫిర్యాదునైనా సరే విచారించి ఎఫ్ఐఆర్ చేయాల్సిన బాధ్యత/ విధి కేవలం స్టేషన్ హౌస్ ఆఫీసర్ (యస్ హెచ్ ఓ) కూ మాత్రమే ఉందన్నారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ( సిఆర్ పిసి) 1973 ప్రకారం ఎవరిమీదైనా ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులోని సత్యాఅసత్యాలను విచారించిన ప్రథప సెక్షన్ 154, 155 ల ప్రకారం ఎఫ్ఐఆర్ చేయాలా వద్దా అనేది స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు పూర్తి అధికారం ఉందన్నారు. కానీ ఖమ్మం రూరల్ మండలంలోని ప్రజలు, కొంతమంది నాయకులు ఫిర్యాదు చేయడానికి వెళ్ళినప్పుడు మీరు ఫిర్యాదు చేయటానికి ఎందుకు వచ్చారని అక్కడి సీఐ వారి మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన వాపోయారు. గ్రామాల్లో జరిగిన గొడవలకు సంబంధించి ఫిర్యాదు చేయడానికి వచ్చినప్పుడు తెల్దారుపల్లి లో తమ్మినేని కృష్ణయ్య కూడా ఇలా తరచుగా వచ్చి ఫిర్యాదు చేశాడని, ఆయన గతి మీకు కూడా పడుతుందని హెచ్చరించడం నేరపూరితమైన చర్యగా భావించాలన్నారు. బాధలు కలిగినప్పుడు, అవమానాలు, అన్యాయాలు జరిగినప్పుడు రాజ్యాంగం ప్రకారం చట్టం తమను ఆదుకుంటుందన్న ధైర్యం సామాన్యులకు ఇప్పటివరకు ఉందని, కానీ ఇలాంటి నీచమైన అధికారుల వల్ల ఆ ధైర్యం సన్నగిల్లే అవకాశముందన్నారు. పోలీస్ స్టేషన్ కి వెళ్లిన తమకు న్యాయం దక్కదని యువత భావించినప్పుడు చెడు మార్గాన ప్రయాణించి, చట్టాన్ని చేతుల్లో తీసుకునే ప్రమాదం ఉందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఖమ్మం రూరల్ సిఐని బదిలీ చేయాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా, పరిగణలోకి తీసుకోకపోవడం వల్లనే ఖమ్మం రూరల్ మండలం పోలీస్ స్టేషన్ ను ముట్టడించే కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కమ్యూనిస్టులు ప్రజాహితం కోరుకునే వారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఈ ముట్టడి కార్యక్రమం చేస్తున్నాము తప్ప ఎటువంటి స్వార్థపూరితమైన ఆలోచన లేదని ప్రజలకు ఆయన ఈ సందర్భంగా విన్నవించారు. కూసుమంచి మండలంలో ఉన్న ప్రతి సిపిఐ కార్యకర్త ఈ ముట్టడి కార్యక్రమానికి కదలాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల సహాయ కార్యదర్శీ జిల్లా లింగయ్య, సిపిఐ నాయకులు సంఘబత్తుల ఉపేందర్ రెడ్డి,కత్రోజు పాండురంగాచారి జిల్లా లాలు, జిల్లా శంకర్ జిల్లా నాగయ్య, జిల్లా సైదులు, ఉపేందర్, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి మహిళపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- **ఆదివాసీ రైతు సేన జిల్లా కో కన్వీనర్ ఊకె భద్రయ్య**
- **ఆదివాసీ మహిళల మీద దాడి చేసి, దౌర్జన్యం చేసిన ఫారెస్ట్ రేంజర్ మరియు సిబ్బంది మీద, చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలి...**
- **వివాదంలో ఉన్న భూములలో వెంటనే జాయింట్ సర్వే నిర్వహించాలి**



**అశ్వరావుపేట అక్టోబర్ 7 (విజయం న్యూస్):** చట్టాలను రాజ్యాంగపు హక్కులను ధిక్కరిస్తే ఎంతటి అధికారినైనా చూస్తూ ఊరుకునేది లేదని చట్టం రుచి ఎంటో చూపిస్తామన్నారు ఆదివాసీ రైతు సేన జిల్లా కో కన్వీనర్ ఊకె భద్రయ్య భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం వాగొడ్డుగుడెం గ్రామంలోని ఆదివాసులను ఇటీవల ఫారెస్ట్ అధికారులు జులుం ప్రదర్శించి, అసభ్యంగా ప్రవర్తించిన తీరును అయన ఖండిస్తూ, భాదితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు.

40 - 50 సంవత్సరాల నుంచి లంకలపల్లి రెవిన్యూ లో భూములను సాగు చేసుకుంటూ, జీవనం కొనసాగిస్తుంటే అశ్వారావుపేట ఫారెస్ట్ రేంజర్, మరియు ఫారెస్ట్ సిబ్బంది, అక్కడ ఉన్న జీడీ మామిడి మొక్కలను పీకేసి దాడి చేయడం అనేది హేయమైన చర్య అని మండిపడ్డారు..

ఫారెస్ట్ అధికారులను వెంటనే అరెస్ట్ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధం అవుతామని అయన హెచ్చరించారు.

చట్టబద్ధంగా పోరాటం చేస్తున్న అమాయకుల మీద ఫారెస్ట్ జులుం ప్రదర్శించడం పద్ధతి కాదని హితువు చెప్పారు. ఎవరైనా చట్టం ప్రకారం పని చేయాలని, చట్టం ముందు అందరూ సమానమేనని అన్నారు.

మహిళల మీద దాడి అనేది సిగ్గుమాలిన చర్య అని ఇలాంటివి పునరావృతం అయితే చూస్తూ ఊరుకునేది లేదని,అన్నారు సాగులో ఉన్న భూములు జోలికి ఫారెస్ట్ సిబ్బంది రావొద్దని ఏమైనా ఉంటే ఉన్నత స్థాయి అధికారులు జాయింట్ సర్వే నిర్వహించాలని, అప్పటి వరకు ఆదివాసులు సాగులో ఉంటారని వారిని ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కణితి వెంకటేష్, సేన మండల నాయకులు కుర్సం బాబూరావు, సహదేవుడు, వెంకటేష్అర్జున్, తదితరులు బాధితులు పాల్గొన్నారు.



## పోలీసుల ఆధ్వర్యంలో

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**అశ్వాపురం, అక్టోబర్ 7, (విజయం న్యూస్):** మండల కేంద్రంలోని చింతిర్యాల అడ్డరోడ్డు వద్ద శుక్రవారం ఎస్ఐ సముద్రాల జితేందర్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని హెచ్చరిస్తున్నా గాని మందుబాబుల తీరు మాత్రం మారటం లేదు. మద్యం తాగిన వాహనదారులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 50వ రోజు కొనసాగుతున్న

# రిలే నిరాహార దీక్షలు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 07(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి




“2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ & ఆర్ పరిహారం” అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికీ 50వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కూర్చున్నవారు టిడిపి మండల అధ్యక్షుడు తాళ్ళూరి జగదీస్, ముస్లిం మత నాయకులు మున్నా, సిపిఎం నాయకులు రాయల వెంకటేశ్వర్లు, కె వి రమణ, కుంజా వెంకటరమణ, ఎస్ కే గౌసియా బేగం, 14వ వార్డు సభ్యులు కైపు శ్రీనివాసరెడ్డి బర్ల కృష్ణవేణి, బర్ల నాగేశ్వరరావు తదితరులు.దీక్షా శిబిరాన్ని సందర్శించి పలువురు సంఘీభావం ప్రకటింన వారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దీపంగి రమణయ్య, బిఎస్పి నాయకులు గాడిద దామోదరదాము, న్యూ సెంచరీ విద్యాసంస్థ చైర్మన్ ఆసిక్ లైక్ తదితరులు

# టీఆర్ఎస్ ఎంపీలకు కేంద్రం జలక్





- **పార్లమెంట్ స్టాండింగ్ కమిటీల్లో టీఆర్ఎస్ ఎంపీలకు చైర్మన్ల పదవులు తొలగింపు**

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 7(విజయంన్యూస్):** పార్లమెంటు స్టాండింగ్ కమిటీల్లో టీఆర్ఎస్‌కు కేంద్రప్రభుత్వం షాక్ ఇచ్చింది. టీఆర్ఎస్ ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వరావుల చైర్మెన్ పదవులను కేంద్రం తొలగించింది. టీఆర్ఎస్‌కు 16 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నా కనీసం ఒక్క పార్లమెంటరీ కమిటీకి కూడా చైర్మన్‌ను నియమించలేదు. ఇప్పటివరకు పరిశ్రమలశాఖ కమిటీ చైర్మెన్‌గా ఉన్న కేశవరావు.. ఇక ఆ కమిటీలో సభ్యునిగా మాత్రమే కొనసాగనున్నారు. అలాగూ లైబ్రరీ కమిటీ చైర్మెన్‌గా ఉన్న నామా కూడా ఆ కమిటీలో సభ్యునిగా ఉండనున్నారు. పార్లమెంటరీ కమిటీలను నియమిస్తూ ఇటీవలె పార్లమెంట్ బులెటిన్ విడుదల చేసింది. ఇదింతా టీఆర్ఎస్ పార్టీ కాస్త బీఆర్ఎస్ గా మారినందుకేనంటూ ఆ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలందరు చూస్తూనే ఉన్నారని ఆరోపించారు.



## కొమురం నరసింహారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**అశ్వాపురం అక్టోబర్ 7 (విజయం న్యూస్):** అశ్వాపురం మండలంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు గత కొన్ని రోజుల క్రితం గొందిగూడెం గ్రామ పంచాయతీ ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ భర్త కొమరం నరసింహారావు గత కొన్ని రోజుల క్రితం డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మరణించగా వారింటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి మేము అండగా ఉంటామని చెప్పి కుటుంబ సభ్యులలో మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంచుగట్ల వీరభద్రం, పినపాక నియోజకవర్గం ఎస్సీ విభాగం అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, కన్నెబొయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సోమిని బ్రదర్స్ వారి నూతన గృహ ప్రవేశ వేడుకలో బిఆర్ఎస్ నాయకులు

**అశ్వాపురం అక్టోబర్ 7 (విజయం న్యూస్):** ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు




అశ్వాపురం మండలం అంబేద్కర్ నగర్ కాలనీలోని సోమిని బ్రదర్స్ నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంచుగట్ల వీరభద్రం, పినపాక నియోజకవర్గం భారత్ రాష్ట్ర సమితి ఎస్సీ విభాగం అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, బిఆర్ఎస్ సినియర్ నాయకులు నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, యువజన విభాగం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు నజీర్ షోను, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, భాస్కర్, రాము, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంట గ్రామంలో ఘనంగా దసరా వేడుకలు

**అశ్వాపురం, అక్టోబర్ 05(విజయం న్యూస్):** మండల వ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మొండికుంట గ్రామపంచాయతీ లో స్థానిక సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాల్లో బొడ్రాయి సమీపంలో జమ్మి పూజ నిర్వహించారు. అక్కడినుండి భక్తులంతా పెద్దసంఖ్యలో ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణానికి చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక మందుగుండు



సామాగ్రి తో నిపుణుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన రావణాసురుడి 50 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని వదించే కార్యక్రమాన్ని అత్యంత కన్నులపండుగగా నిర్వహించారు. దేశ విదేశాల్లో నివాసం ఉండే మొండికుంట గ్రామానికి చెందిన ఎన్నారైలు కూడా ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొండికుంట ఉప సర్పంచ్ మేడవరపు సుధీర్, , సొసైటీ డైరెక్టర్ కాసరబాద సందీప్, నాయకులు జాలె రామకృష్ణారెడ్డి, కొల్లు మల్లారెడ్డి, కమటం వెంకన్న, ముస్కు శ్రీనివాసరెడ్డి, పాటి మన్మథ రెడ్డి, గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ కార్యకర్తలారా..కదలిరండి..

- సింగ్ నరసింహారావు,దండు ఆదినారాయణలు... పిలుపు

**కల్లూరు అక్టోబర్ 07 (విజయం న్యూస్):** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసిం హారావు,దండు ఆదినారాయణ,రాష్ట్ర కార్య దర్శి కూనంనేని సాంబశివరావు,భాగం హేమం తరావు,పోటు ప్రసాదు,దండి




సురేష్ ఇతర సిపిఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ..ఈనెల 10వ తేదీన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ సిపిఐ ఆధ్వర్యంలో ముట్టడించునున్నట్లు ఈ కార్యక్ర మానికి సత్తుపల్లి నియోజకవర్గంలోని సిపిఐ పార్టీ సభ్యులు, సానుభూతిపరులు కదిలి రావాలని జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు,దండు ఆదినారా యణలు పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ సిఐ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ ఖమ్మం రూరల్ మండలం నాయకత్వాన్ని దుర్భాషలా డుతూ, అక్రమ కేసులు పెడతానని తెల్లదారుపల్లి, ఎదులాపురం సంఘ టనలే జరుగుతాయం టూ సిపిఐ నాయకత్వాన్ని బెదిరింపులకు పాల్ప డుతూ!! అక్కడున్న టిఆర్ఎస్ నాయకుడికి వత్తాసు పలుకుతూ,హత్య రాజకీయా లను ప్రోత్సహిస్తున్న సిఐని వెంటనే,అక్కడ నుండి ట్రాన్సఫర్ చేయాలని పార్టీ కార్యకర్త లను ఇబ్బందులకు గురి చేస్తున్న రూరల్ సీఐపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు,వేము రాంబాబు,ఏఐటియుసి మండల నాయకులు కొత్తపల్లి వెంకట్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెర్వు దేవి నిమజ్జనంలో అపశృతి

- వీరబాబు అనే యువకుడిపై హత్యాయత్నం
- కత్తితో పొడిచిన యువకులు
- ఖమ్మం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స
- కేసు నమోదు చేసిన పోలీసులు



**కూసుమంచి, అక్టోబర్ 7(విజయంన్యూస్):** దేవి నవరాత్రుల పాటు సంతోషంగా భక్తిభావంతో పూజలు చేసిన యువకులు చివరి నిమిషంలో నిమజ్జన సమయంలో వాగ్వాదానికి దిగారు. అది కాస్త ఘర్షణకు దారితీయడంతో వీరబాబు అనే యువకుడిపై కొంత మంది యువకులు కత్తితో దాడి చేశారు. కత్తి పొట్టలో దిగడంతో స్థానికులు హుటాహుటిన ఖమ్మం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. దీంతో సమాచారం అందుకున్న కూసుమంచి పోలీసులు నింధితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ సంఘటన జీళ్ళచెరువులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో ప్రతి ఏడాది కనకదుర్గ విగ్రహాలను ప్రతిష్టించి దేవినవరాత్రుల ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు. గత 10ఏళ్లుగా అందరు ఐక్యంగా ఉంటూ ఈ సంబరాలను జరుపుకుంటారు. ఎంతో సందడిగా ఈ ఉత్సవాలను చేయడం అచారంగా వస్తుంది. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది గ్రామంలో మూడు కనకదుర్గమ్మ విగ్రహాలను ప్రతిష్టించారు. నవరాత్రుల పాటు అద్భుతంగా పూజలు చేశారు. రోజంతా కోలాట, చప్పట్లతో సందడి చేశారు. ఆనందోత్సవాల నడుమ, భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అయితే చివరి రోజు గురువారం నిమజ్జనం చేసే కార్యక్రమం జరుగుతుండగా కొంత మంది యువకుల మధ్య వాగ్వాదం జరిగింది. అది కాస్త ఘర్షణకు దారితీసింది. పరస్పర ఘర్షణ పడుతున్న సమయంలో ఐతగాని వీరబాబు(20) అనే యువకుడిపై కత్తితో కడుపులో పోడిచి హత్యయత్నానికి ప్రయత్నించారు. దీంతో స్థానికులు గమనించి తక్షణమే కిమ్స్ కు తరలించారు. అక్కడ వైద్యులు వీరబాబుకు ఆపరేషన్ చేసి వైద్యసేవలను అందిస్తున్నారు. ఈ సమయంలో కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. కాగా సమాచారం అందుకున్న కూసుమంచి ఎస్ఐ నందీఫ్ తన సిబ్బందితో కలిసి గ్రామానికి వచ్చి విగ్రహాలను నిమజ్జనం చేయించారు. ఎలాంటి గొడవ వాతావరణం లేకుండా చేశారు. అనంతరం కూసుమంచి సీఐ కె.సతీష్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. అనంతరం బాధితుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా పోలీసులు గస్తికాచారు. పలువురికి అవగాహణ కల్పిస్తున్నట్లు తెలిసింది.

# విగ్రహాల తొలగింపు చర్యలు మానుకోవాలి

- నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 16(విజయంన్యూస్):** నగరంలో ప్రధాన కూడళ్లలో ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని



ఇందిరాగాంధీ విగ్రహాల తొలగింపు చర్యలను మానుకోవాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శు క్రవారం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ మార్కెట్ రోడ్, ఎన్ఎస్పి అతిథి గృహం సమీపంలో గల మహాత్మా గాంధీ, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీల విగ్రహాలను తొలగించడం దేశాన్ని అవమానించడమే అని అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహాత్మా గాంధీ, స్వాతంత్ర అనంతర దేశ అభివృద్ధికి బాటలు వేసిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల విగ్రహాలను తొలగిం చడం నీచమైన చర్య అని అన్నారు. వారు జాతీయ నాయకులని,దేశం కోసం వారి ప్రాణాలనే త్యాగం చేశారని గుర్తు చేశారు. అలాంటి త్యాగ మూర్తుల విగ్రహాలను పునరుద్ధించాల్సింది పోయి తొలగించడం దారుణం అని అన్నారు. రిపబ్లిక్ మరియు స్వాతంత్రదినోత్సవాల రోజున జాతీయ జెండాలను నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేసిన అనేక జాతీయ భారీ ఏమినాన్స్ లను కార్పొరేషన్ తొలగించిందని అన్నారు. టీ ఆర్ ఎస్ పార్టీల బ్యానర్లు, ఏమినాన్స్ పై లేని అడ్డంకులు కాంగ్రెస్ పార్టీ వాటికే వచ్చిందా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ బ్యానర్లు ఫ్లెక్సీలు నెలలు తరబడి నగరంలో ఉంచుతారని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యానర్లను అదే రోజు తొలగించి తీసుకెళ్లి టిఆర్ఎస్ పార్టీకి వినియోగిస్తున్నారని, మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ సామగ్రిని టిఆర్ఎస్ కార్యకలాపాలకు ఎలా ఉపయోగించుకుంటారని ప్రశ్నించారు. తక్షణమే విగ్రహాలను యధావిధిగా కొనసాగించాలని ఇకముందు ఇట్లాంటి చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ దుద్దుకూరు వెంకటేశ్వర్లు మిక్కిలినేని మంజుల ఎం వెంకటేశ్వర్లు పల్లెబోయిన చంద్రం మహమ్మద్ రఫీదా నిరంజన్ కొప్పెర ఉపేందర్ లకావత్ సైదులు నాయక్ మిక్కిలినేని నరేందర్ చౌదరి మొహమ్మద్ ముస్తఫా తదితరులు హాజరైయ్యారు.

# ఇక్కడ ముక్కు మూసుకోందే కూర్చోలేం

**ఏన్కూరు, అక్టోబర్ 7(విజయం న్యూస్):** స్వచ్ఛమైన గాలి ప్రశాంతమైన వాతావరణం ఉన్నచోట కొంచెం సేపు కూర్చుంటాం. ఆరోగ్యంగా ఉంటాం. కానీ అందుకు విరుద్ధంగా ఏన్కూరు మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన పరిస్థితి



నెలకొన్నది. ఇక్కడ ముక్కు మూసుకోందే కూర్చునే పరిస్థితి లేదు. మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన మురికి నీటి మడుగు దర్శనమిస్తున్నది. ఇది దుర్వాసన వెదజల్లుతున్నది. దోమలకు నిలయంగా మారింది. పల్లెల్లో పరిశుభ్రత పాటించే అధికారులు ఇక్కడ మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. మండల పరిషత్ కార్యాలయం దగ్గర కొంచెం సేపు కూర్చోవాలనుకునే వారికి ఈ మురికి నీటి మడుగు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నది. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎస్సై కొండలరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన పొంగులేటి, మట్టా, ప్రధాన అనుచరుడు కె.వి.ఆర్

**కల్లూరు అక్టోబర్ 07 (విజయం న్యూస్):** కల్లూరు ఎస్సైగా బదిలీపై వచ్చిన బీ.కొండల రావు ను మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మట్టా దయానంద్‌ల ప్రధాన అనుచరుడు చెన్నూరు కెవిఆర్ తన మిత్రబృందంతో కలిసి




ఎస్సై ను శాలువాతో సన్మానించారు.అనంతరం స్వీట్లు తినిపించి చెన్నూరు గ్రామం గ్రామ ప్రజల తీరుతెన్నుల మీద చర్చించుకోవడం జరిగింది.ఆయన వెంట ఆర్మీ మేజర్ మాదాల వంశీకృష్ణ,రాము యాదవ్, మన్నే చంటి తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 07(విజయం న్యూస్):** మండల పరిధిలోని సారపాక ఐటిసి ఫంక్షన్ హాల్ నందు గల్లా నాగభూషయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని సన్మానించి, భగవద్గీతను బహుకరించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ క్రమ శిక్షణ, పట్టుదల, ప్రశ్నించే తత్వం, యూనియన్ పట్ల అంకితభావం,ఆధ్యాత్మిక



భావాలు కలిగిన వక్తి, గల్లా నాగభూషయ్య అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఐఎన్టి యూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి, ఐఎన్టియూసి జనరల్ సెక్రెటరీ యారం పిచ్చిరెడ్డి,ఐటీసీ ఇటుక అధ్యక్షులు గోనె రామారావు, ఐఎన్టియూసి సభ్యులు బొడ్డు నరసింహారావు, బొడ్డు.నాగరాజు,నరేష్, బీసీ నాయకులు వల్లపు యాకయ్య, కుక్కల సాంబయ్య, మెట్టెల.సైదుబాబు,అఖిల భారత యాదవ మహాసభ యువజన అధ్యక్షులు గొడపర్తి రాంబాబు,డేగల ధర్మయ్య వివిధ యూనియన్ల నాయకులు, కార్మికులు, బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

# పేరాయి గూడెం పంచాయతీలో మంచినీటి కష్టాలు

- కాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించిన మహిళలు
- ట్రాఫిక్‌కు అంతరాయం - భారీగా నిలిచిన వాహనాలు
- ఇబ్బందులు పడ్డ వాహనదారులు

**అశ్వరావుపేట, అక్టోబర్7(విజయం న్యూస్):** అశ్వారావుపేట మండలం లోని పేరాయిగూడెం పంచాయతీలో ప్రజలకు మంచినీళ్లు అందక పోవడంతో మహిళలు కాళీ బిందెలతో రోడ్డు ఎక్కారు. గత వారం




రోజుల నుండి మంచినీళ్లు రావటం లేదని పాత పేరాయిగూడెంకు చెందిన మహిళలు ఆరోపించారు. కూలి పనులకు వెళ్లి ఇంటికొచ్చేసరికి మంచినీళ్లు రాకపోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోయారు. అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో, విసుగు చెందిన వారు ఖాళీ బిందెలతో జాతీయ రహదారిపై బయిటాయించారు. మాకు అవసరమైన మంచినీళ్లు అందించాలని అధికారులను నిలదీశారు. గంటల తరబడి రాస్తారోకో చేయటంతో రహదారి వెంట భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయి. రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రయాణికులు వాహనదారులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న అశ్వరావుపేట పోలీసులు స్థలానికి చేరుకొని రోడ్డుపై బైఠాయించిన మహిళలకు సర్ది చెప్పడంతో అంతటితో గొడవ సర్దుమణిగింది. పంచాయతీ కార్యదర్శి పై మాకు మంచి నీళ్లు కావాలి ఎప్పుడు అందిస్తారని వాగ్వాదానికి దిగారు. దీంతో పంచాయతీ సెక్రటరీ స్పందించి నీళ్లు అందించడానికి సిబ్బంది లేక కొంత ఆలస్యం అయిందని త్వరలోనే మంచినీళ్లు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఖమ్మంలో సర్కార్ కార్యాలయాలకు మోక్షం

- పోలీస్, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి
- ఈనెల 10న ముహూర్తం

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 7(విజయంన్యూస్):** ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో సర్కార్ కార్యాలయాలకు మోక్షం లభించింది. కొత్తగా ఏర్పడిన రఘునాథపాలెం మండలానికి పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయాలు స్వంత భవనాలు లేకపోవడంతో



స్పందించిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. దీంతో రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి స్థలాన్ని సేకరించాలని మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశించగా, ఇటీవలే స్థల పరిశీలన పూర్తైయ్యింది. దీంతో భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

**స్థలాన్ని పరిశీలించిన టీఆర్ఎస్ నేతలు**

రఘునాథపాలెం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులకు ఈ నెల 10వ తేదీన ఉదయం 10.00 గంటలకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి పీఏ రవి కిరణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా స్థలాన్ని మంత్రి పీఏ రవికిరణ్, పార్టీ నాయకులు శుక్రవారం పరిశీలించి తగు ఏర్పాట్లు చేస్తున్నారు. రఘునాథపాలెం మండలం ఎర్పాటు అనంతరం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక



చొరవతో మండల స్వరూపం ఒక్కొకటిగా రూపుదిద్దు కుంటుందని అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం మండల కార్యాలయాలు అన్ని ఒకే ప్రాంగణంలో ఉండాలనే సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండల కేంద్రంలో ఇప్పటికే మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేశారని వివరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్దనే ప్రధాన రహదారి పక్కనే రెండూ ఎకరాల సువిశాల స్థలంలో పోలీస్ స్టేషన్, మరో రెండెకరాల స్థలంలో తహశీల్దార్ కార్యాలయంకు మంత్రి పువ్వాడ ఆదేశాల మేరకు ఇప్పటికే అధికారులు స్థలాన్ని కేటాయించిన విషయం తెలిసిందే. ఆయా ప్రాంగణంలో ఈ నెల 10వ తేదీన మంత్రి పువ్వాడ కుమార్ ఆయా భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి త్వరలో ప్రజలకు సేవలు అందిస్తారని అన్నారు. త్వరలో అక్కడే మరో రెండెకరాల స్థలంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ) కార్యాలయాన్ని సైతం స్థలాన్ని కేటాయించనున్నారని వెల్లడించారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఒకే చోటకు రావడం పట్ల మండల ప్రజలు, రైతులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నర్సింహారావు, సబ్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, పీఆర్ఏఈ ఆదిత్య రాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ కొంటెముక్కల వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మాదంశెట్టి హరిప్రసాద్, మండల అధ్యక్షుడు అజ్మీరా వీరు నాయక్, పిన్ని కోటేశ్వర రావు, మందడపు నర్సింహారావు, కుర్రా భాస్కర్ రావు, మద్దినేని వెంకటరమణ, గుడిపుడి రామారావు, మందడపు సుధాకర్, మందడపు మాధవ రావు తదితరులు అన్నారు.

# అలుపెరగని శ్రామికుడు గల్లా నాగభూషయ్య

- శ్రమ క్రమశిక్షనే అవార్డుకి అర్హత
- సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రశంస

**బూర్గంపహాడ్, అక్టోబర్ 07(విజయం న్యూస్):** అలుపెరగని శ్రామికుడు గల్లా నాగభూషయ్య అని ఐటిసి ఉన్నత అధికారులు పలు కార్మిక సంఘాల నాయకులు కొనియాడారు. మండల పరిధిలోని సారపాక ఐటిసి ఫంక్షన్ హాల్ లో గురువారం టిఎన్టియుసి మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం లో అయినను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐటీసీ ఉన్నత అధికారులు ఐటీసీ లోని పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రమ క్రమశిక్షణ కృషి పట్టుదల ఆయనకు శ్రమ శక్తి అవార్డు రావడానికి మూల కారణమయ్యాయని ప్రశంసించారు. ఆది నుంచి టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ను ఆరాధిస్తూ బాలయ్యను అభిమానిస్తూ చంద్రబాబుకు జై కొడుతూ ఒకే పార్టీ ఒకే మాట ఒకే మాట నినాదంతో ఏ లాభాపేక్ష ఆశించకుండా నాటినుండి నేటి వరకు నిబద్ధతతో ఉన్నారని తెలిపారు.నాగభూషయ్య మాత్రం నైతికతతో తాను నమ్మిన సిద్ధాంతానికి లోబడి ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో



టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ టిఎన్టియుసి మిత్రపక్ష వైయస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి,ఐటీసీ ఉన్నత అధికారులు శాంకిరణ్ సిద్ధార్థ్ మహంతి ఐటిసి అడ్మినిస్ట్రేటివ్ అధికారి చెంగల్ రావు తోపాటు పలువురు అధికారులు,ఐటీసీలోని పలు యూనియన్ కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతీ ఓటర్ కచ్చితంగా తమ ఆధార్‌ను ఓటర్ ఐడితో లింక్ చేసుకోవాలి

**బూర్గంపహాడ్, అక్టోబర్ 07(విజయం న్యూస్):** ప్రతీ ఓటర్ కచ్చితంగా తమ ఆధార్ ను ఓటర్ ఐడి తో లింక్ చేసుకోవాలని ఒక ప్రకటనలో బూర్గంపహాడ్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి తెలియజేసారు. అందుకోసం దగ్గర్లోని పోలింగ్ బూత్ అధికారికి



కానీ,దగ్గర్లోని అంగన్ వాడి టీచర్ కి కానీ లేదా తహసీల్దార్ ఆఫీస్ నందు ఓటర్ ఐడి గ్జిర్సో, ఆధార్ గ్జిరోస్ ను ఫామ్ బి ద్వారా ఇచ్చి నమోదు చేయించుకొనగలరు.లేదా ఓటర్ హెల్ప్ లైన్ అప్ ద్వారా కానీ, ఓటరపోర్టల్ వెబ్సైట్ ద్వారా కానీ, దగ్గర్లోని మీసేవ ద్వారా కానీ తమ ఓటు కి ఆధార్ లింక్ చేసుకొనగలరు. లేని యెడల మీరు స్థానికంగా నివాసం వుండట్లేదు అని భావించి ఓటు తొలగించే అవకాశం కలదు.

అంతేకాకుండా మీ వోటు మీ నివాస ప్రాంతంలో కాకుండా వేరే పోలింగ్ స్టేషన్ లో ఉంటే పై వెబ్సైట్ ల ద్వారా ఫామ్ 8ఏ లో మీ నివాస ప్రాంతానికి మార్చుటకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగలరు

# పాట కొట్టు పేరుతో అధిక ధరలతో విక్రయం...

- పాట కొట్టు పేరుతో ... కూరగాయలు అధిక ధరలకు విక్రయం .
- కూరగాయ వ్యాపారులకు లాభార్జనే ధ్యేయం
- సామాన్య మానవుని నడ్డి విరుస్తున్న వైనం.
- మణుగూరు మున్సిపాలిటీ అధికారులు కూ వినతి పత్రాన్ని అందజేశారు..
- కూరగాయగాయల వ్యాపారులు నిలువు దోపిడీని ఆపాలని కోరిన సామాజిక కార్యకర్త కర్నె రవి.

**మణుగూరు అక్టోబర్ 7 (విజయ న్యూస్):** మానవునికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉంటే సరిపోతుంది. మనిషి జీవితంలో ఎంతో ముఖ్యమైనవి నిత్యావసర సరుకులు. నిత్యావసర సరుకుల కోసం మార్కెట్ కి వెళ్తే అధిక ధరలతో బెంబేలెత్తిస్తున్నారు. కూరగాయల వ్యాపారులు అంతా ఒకచోట చేరి కూరగాయల అధిక రేటుతో సామాన్య మానవునికి అధిక రేటు విక్రయిస్తూ లాభార్జన పొందుతున్నారు. ఇది ఎక్కడో కాదు అండి మణుగూరు మండలంలోని నిత్యం జరిగే ప్రక్రియ. కూరగాయల వ్యాపారులంతా ఒకచోట చేరి నెలలో రెండు రోజులు "పాట కొట్టు" పేరుతో కూరగాయల విక్రయిస్తూ విక్రయదారుల నడ్డి విరుస్తున్నారు. సుమారు ఒక కిలో టమాట ధర 30 రూపాయలు ఉంటే 60



రూపాయలు వసూలు చేస్తూ కూరగాయల వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇటువంటి మోసాలు నుండి మణుగూరు ప్రజలను కాపాడాలని మణుగూరు మున్సిపాలిటీ అధికారులు కూ వినతి పత్రం అందజేశాను త్వరలో భద్రాద్రి కోత్తగూడేం జిల్లా కలెక్టర్ గారికమ దృష్టి కి తీసుకొని వెళ్తానని సామాజిక కార్యకర్త కర్నె రవి కోరారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

# ట్రాన్స్ఫార్మర్ దొంగలను పట్టుకున్న పోలీసులు

- రైతుల వ్యవసాయ పొలాల్లో ట్రాన్స్ఫార్లను పగలకొట్టి రాగి వైర్లు ఎత్తుకెళ్లే ఇద్దరు దొంగలు అరెస్ట్..
- రైతుల వ్యవసాయ పొలాల్లో ట్రాన్స్ఫార్మ్ లే టార్గెట్...
- నిందితుల నుండి రాగి వైరు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**అశ్వారావుపేట అక్టోబరు 7(విజయం న్యూస్):** రైతుల వ్యవసాయ పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్స్ ను బద్దలు కొట్టి కాపర్ వైర్ ఎత్తుకెళ్లే ఇద్దరు వ్యక్తులను అశ్వారావుపేట పోలీసులు పట్టుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి..వరసగా దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అశ్వరావుపేట ఎస్సై అరుణ తమ సిబ్బందితో పట్టుకున్నారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం రోడ్ల వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై మూట ఉండటంతో అనుమానంతో తనిఖీ చేశారని, మూటలో రాగి వైరు ఉండటంతో గోపు కిరణ్, పోతురాజు అశోక్, ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించామని సిఐ బాలకృష్ణ విలేకరుల సమావేశంలో తెలిపారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పొలాల్లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్స్ ను బద్దలు కొట్టి విలువైన రాగి వైరు దొంగలించేవారని, దమ్మపేట, బూర్గంపాడు, అశ్వాపురం, జూలూరుపాడు పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ట్రాన్స్‌ఫార్మర్ లో ఉన్న రాగి,అల్యూమినియం వైర్లను కూడా దొంగిలించి సొమ్ము చేసుకునేవారని,తరలి పసరు ఇద్దరు నిందితుల వద్ద నుండి 1,10,700 రూపాయలు విలువచేసే 123 కేజీల రాగి వైర్,పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. ఇప్పటివరకు 19 ట్రాన్స్ఫార్మర్ల నుండి రాగి వైర్ దొంగతనాలు చేసినట్లు తెలిపారు.దొంగలించిన రాగి వైర్ ను అల్యుమినియం షాప్‌లో అమ్ముకొని వచ్చిన డబ్బులు తో చెడు వ్యసనాలకు, మరియు సొంత అవసరాలకు ఖర్చు చేసినట్లు నిందితులు తెలిపారని అయన




వివరించారు.నిందుతులను పట్టుకోవడం లో ముఖ్య పాత్ర పోషించిన పోలీసు సిబ్బంది నాగేంద్రరావు వెంకటేశ్వరరావు లక్ష్మయ్య లను అయన అభినందించారు.

రైతుల వ్యవసాయ మోటార్లు దొంగలిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ బాలకృష్ణ ఎస్సై అరుణ సాయి కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వడంలో జాప్యం..

- కాంట్రాక్ట్ కార్మికుల రెండు సంవత్సరాలు సీఎం పిఎఫ్ పాస్ బుక్కులు అందజేయాలి ..
- ఎస్ ఓ టు జియం లలిత్ కుమార్ కి వినతి పత్రం అందజేసిన ఐఎఫ్ టి యు నాయకులు .

**మణుగూరు రూరల్ (విజయం న్యూస్) అక్టోబర్ 7:** ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి రెండు సంవత్సరాల కోల్ మైన్స్



ప్రావిడెంట్ ఫండ్ పాస్ బుక్ లు అందజేయాలని కోరుతూ ఐఎఫ్ టి యు

ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నాయకులు ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి లలిత్ కుమార్‌కి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి 2020-21 21-2022, రెండు సంవత్సరాలకు సంబంధించిన సీఎం పీఎఫ్ పాసుబుక్కులు ఇప్పటి వరకు అందజేయలేదనీ ఇతర ఏరియాలకు భిన్నంగా ఎప్పటికప్పుడు పిఎఫ్ జమ వివరాలు తెలియజేసే విషయంలో మణుగూరు ఏరియా ఎప్పుడూ ముందుండేదనీ ఎందుకో గాని ఈమధ్య ఈ విషయంలో జాప్యం జరుగుతోందనీ దయచేసి సత్వరమే రెండు సంవత్సరాల జమతో కూడిన పిఎఫ్ పాసుబుక్కుల అందజేసే విధంగా తగు చర్యలు చేపట్టవలసిందిగా యాజమాన్యాన్ని కోరారు.

అన్ని విభాగాల సివిల్ కాంటాక్ట్ కార్మికులకు మరియు ఎస్ఎంఎస్ ,ఫారెస్ట్రీ ఉద్యానవనాలు, పర్చేజ్ విభాగం స్టోర్స్, ట్రాక్ మడ్ క్లీనింగ్, పికె ఓసి ,వాషింగ్ ప్లాంట్,గెస్ట్ హౌస్ లు, షేల్ పికింగ్, ఆయిల్ బ్యారెల్స్ లోడింగ్ అన్ లోడింగ్ తదితర కాంటాక్ట్ కార్మికులకు రెండు సంవత్సరాల పిఎఫ్ పాసుబుక్కులు అందజేయాలి.

అనారోగ్యంతో పని మానివేసిన, చనిపోయిన వారి కూడా వెంటనే అందజేయాలి,పీకే ఓసి సిల్ట్ మరియు నర్సరీ కాంటాక్ట్ కార్మికులకు పిఎఫ్ అమలు చేయాలి .ఈ కార్యక్రమంలో కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు ఏ మంగీ లాల్, సంజీవరావు, వెంకటేశ్వర్లు, భద్రం,సాంబ, లక్ష్మీనారాయణ, రవి, లింగయ్య, బత్తుల లక్ష్మణ్, దేగల రాజేంద్ర బాబు, దేగల సంపత్ కుమార్, శ్రీనివాస్ ఎల్లమ్మ, ఫాతిమా, నాగమణి ,సీత ,ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 4న జరిగే సిపిఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**అశ్వాపురం అక్టోబర్ 7 (విజయం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 24వ జాతీయ మహాసభల సందర్భంగా ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు జరిగే మహాసభలను మరియు 14వ తేదీన జరిగే భారీ




బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,కమటం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని అశ్వాపురం సిపిఐ ఆఫీస్ నందు పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జాతీయ మహాసభల జయప్రదం భూమి కోసం భుక్తి కోసం, పేద ప్రజల ముక్తి కోసం ఆనాడు దేశ సంపూర్ణ స్వతంత్రం కోసం, ఈనాడు సంపూర్ణ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం, రైతులు, కార్మికులు కర్షకులు, పేద ప్రజల అభ్యున్నత కోసం కమ్యూనిస్టు పార్టీ అధికారం ఉన్న లేకున్నా దేశ సమగ్రత సమైక్యత కోసం నిరంతరం ఉద్యమిస్తుందని చెప్పారు. కేంద్రంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద దేశ విచ్ఛనకర ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 14న విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభకు 25 దేశాల నుండి ప్రతినిధులు వస్తున్నారని, దేశంలో ఆరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు కమ్యూనిస్టు అగ్రనేతలు హాజరవుతున్నారని తెలియ పరిచారు.

ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల సిపిఐ కార్యదర్శి అనంతనేని సురేష్, మండల కార్యవర్గ సభ్యులు దంతాల జగదీష్, మేలాపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, తోట వెంకట్ నర్సయ్య, ఈనపల్లి పవన్ సాయి, రెడ్డి బోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.